**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 30 జూలై, 2025.**

**శ్రీ సిహెచ్.కుటుంబరావు గారికి,**
వైస్ ఛైర్మన్, స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్‌కి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం: పి-4 పేరుతో టీచర్లు, సచివాలయ ఉద్యోగులను దత్తత తీసుకోవాలని ఇచ్చిన మెమోలపై వాస్తవాలు వివరించాలని కోరుతూ...**

**అయ్యా!**

పి-4పై మీరిచ్చిన వివరణ చూశాక ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

గత కొన్నాళ్ళుగా రాష్ట్రంలో పి-4 పేరుతో పేదరికం నిర్మూలన చేస్తామని, సంపన్నులు మార్గదర్శకులుగా 20 లక్షల బంగారు కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టింది. కార్పొరేట్లు, సంపన్నుల నుండి తగినంత స్పందన రాకపోవడంతో ఇప్పుడు ఆ భారాన్ని ఉద్యోగులపై వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనపడుతున్నది. దీనికి సంబంధించి జూలై 25, 2025న ఏలూరు జిల్లా డిఈవో, విజయనగరం జిల్లా సాలూరు పురపాలక సంఘం కమిషనర్ మెమోలు కూడా జారీ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఐ(యం) జూలై 27న ప్రకటన కూడా విడుదల చేసింది.

కానీ మీరు ఏ జిల్లా అధికారి కూడా మెమోలు జారీ చేయలేదని, ఇదంతా అవాస్తవమని, పి4 పథకం కేవలం స్వచ్ఛందమని చెబుతున్నారు. ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి (డిఈవో), సాలూరు మున్సిపల్ కమిషనర్ విడుదల చేసిన మెమోలు మీకు ఈ ఉత్తరంతో పాటు జతపరుస్తున్నాను. ఇవి తప్పుడువైతే సంబంధిత అధికారులపై చర్య తీసుకోండి. లేదా వాస్తవమైతే అంగీకరించండి. లేదా ఫేక్ అయితే ఖండన ఇచ్చి బాధ్యులను బహిరంగ పర్చండి. ఈ పని చేయకుండా విమర్శలను ఖండించడం న్యాయం కాదు.

కార్పొరేట్లు, పెద్ద కంపెనీలు ఎగ్గొట్టిన పన్నులు, బ్యాంకు రుణాలు ప్రభుత్వం చిత్తశుద్ధితో వసూలు చేస్తే పేదలకు అవసరమైన సౌకర్యాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయవచ్చు. దానికి బదులు రాష్ట్ర సంపదను సంపన్నులకు ధారాదత్తం చేస్తూ వారు దయతో ఇచ్చే దానాల ద్వారా పేదరికం పోగట్టలేమని మీవంటి ఆర్థిక నిపుణులకు కూడా తెలుసు. కావున మీరు ప్రజలకు వాస్తవాలు వివరించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి

**జతపర్చబడినవి :**

**(1) ఏలూరు జిల్లా విద్యాశాఖ (డిఈవో) విడుదల చేసిన మెమో.**

**(2) విజయనగరం జిల్లా సాలూరు మున్సిపల్ కమిషనర్ విడుదల చేసిన మెమో.**

**PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER, ELURU DISTRICT, ELURU**

**Present: Smt M.Venkatalakshmamma.,M.Com.,B.Ed.**

**Rc.No.Spl/2025** **Dated.25.07.2025**

**Sub:-** School Education – Registration of P4 (Public Private Peoples Partnership) Margadarsees – Instructions - Issued.

**Ref:-** 1.As per the directions of Hon'ble Collector and District Magistrate, Eluru dated.24.07.2025.

&&&

In the reference cited above, the Hon'ble Collector and District Magistrate, Eluru has directed to make P4 Registration from the School Education Department, all MEOs should register 190 HMs/SAs as Margadarsees in their respected mandal and this process has to be completed by tomorrow 5PM.

In view of the above, the District Educational Officer, Eluru hereby directed all the Dy.EO's and MEO's in the Eluru District has to complete 190 HMs/SAs as Margadarsees from each mandal and this registration process may complete by tomorrow 5:00 PM without fail and all the MEOs are instructed to take necessary action in the matter.

//true copy attested//

Sd/- M Venkatalakshmamma
District Educational Officer,
Eluru Dist, Eluru.

Assistant Director
25/7/25
25.07.25

**Note:- Regarding this, a WebEx will be conducted today 3:00 PM by DEO/APC.**

To,
All the Dy.EO's in the Eluru District.
All the MEO's in the Eluru District.

**మునిసిపల్ కమీషనరు : సాలూరు పురపాలక సంఘం వారి ఉత్తర్వులు**

**ప్రస్తుతం : శ్రీ బి.వి.ప్రసాద్**

**మునిసిపల్ కమీషనరు (FAC)**

ఆర్.ఓ.సి.నెం. 254/2019/సి3. తేది. 26.07.2025

విషయం :- పరిపాలన విభాగం – సచివాలయ వ్యవస్థ – సాలూరు పురపాలక సంఘం – Zero Poverty is Flagship Program (Public-People-Private Partnership) **P4 Policy** సర్వే ద్వారా గుర్తించబడిన గృహాలకు "నీడ్" సర్వే చేయుట, మార్గదర్శకులను గుర్తించుట, అందరు సెక్రటరీలు అర్హత గల ఇద్దరిని Adoption చేసుకొనుటకు గాను ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సూచిక :- 1) గౌరవ ప్రిన్సిపాల్ సెక్రటరీ (Plg-X), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి మెమో నెం. 2688037/Plg.X/2025, తేది. 09.07.2025 గలది.

2) గౌరవ కలక్టర్ మరియు మెజిస్ట్రేట్, పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆదేశములు తేది 14.07.2025 గలవి.

3) గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, పార్వతీపురం మన్యం జిల్లా వారి తేది. 26.07.2025న జారీ చేసిన వీడియో కాన్ఫరెన్స్ ఆదేశములు గలవి.

***

**ఉత్తర్వులు:**

పై సూచిక (1) మరియు (2) లలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణ ఆంధ్ర @2047 కార్యక్రమం లో భాగంగా, పేదరిక నిర్మూలన కొరకు P4 సర్వే ను రాష్ట్ర వ్యాప్తంగా గల అన్ని గృహాలను మార్చి 2025 నాటికీ గుర్తించవలసినదిగా ఆదేశాలు జారీచేసియున్నారు.

తదుపరి సూచిక (3) లో ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, పార్వతీపురం మన్యం జిల్లా వారు తేది. 26.07.2025న జారీ చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ దిగువ తెలియజేసిన ఆదేశములు జారీ చేసి యున్నారు.

1) సాలూరు పురపాలక సంఘములో P4 సర్వే లో గుర్తించిన బంగారు కుటుంబాలు అన్నింటికి "నీడ్" సర్వే చేసి ఆయా కుటుంబాలకు కావలసిన కనీస అవసరాలను గుర్తించి సదరు రిపోర్ట్ ను కార్యాలయ ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారికి తేది. 28.07.2025 సాయంత్రం 5.00 గంటలలోగా సమర్పించవలసినదిగా ఆదేశించడమైనది.
2) సాలూరు పురపాలక సంఘ పరిధిలో గల 14 వార్డు సచివాలయములలో రాజకీయ నాయకులు, అంగన్ వాడీ సిబ్బంది, మండల స్థాయి ఉద్యోగులు, NGO సంస్థలు, NRIలు, పారిశ్రామిక వేత్తలు, లారీ యజమానులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, లాయర్లు, వ్యాపారవేత్తలు ఇలా వివిధ వర్గముల నుండి మార్గదర్శకులను గుర్తించి వారి వివరములను తేది. 28.07.2025 సాయంత్రం 5.00 గంటలలోగా సమర్పించవలసినదిగా ఆదేశించడమైనది.



3) సాలూరు పురపాలక సంఘ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సెక్రటరీలలో ప్రతి ఒక్కరు ఇద్దరిని తప్పనిసరిగా Adoption చేసుకొనవలసినదిగా ఆదేశించడమైనది.

ఈ ఉత్తర్వులు అతి జరూరుగా భావించవలెను.

సం/- బి.వి.ప్రసాద్,
కమీషనరు (FAC)
సాలూరు పురపాలక సంఘం

టు :- 14 వార్డు సచివాలయ కార్యదర్శులు, సాలూరు పురపాలక సంఘం.

నకలు :- గౌరవ ఛైర్ పర్సన్, సాలూరు పురపాలక సంఘం వారికి సమర్పించడమైనది,

నకలు : ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, పార్వతీపురం మన్యం వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

నకలు : జిల్లా జాయింట్ కలెక్టర్, పార్వతీపురం మన్యం వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

నకలు : గౌరవ జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

నకలు :- గౌరవ ప్రాంతీయ సంచాలకులు, పుర పరిపాలన శాఖ, విశాఖపట్నం వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

నకలు :- గౌరవ సంచాలకులు, GVWV & GSWS, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

నకలు :- గౌరవ సంచాలకులు, పుర పరిపాలన శాఖ, వడ్డేశ్వరం, గోరంట్ల, గుంటూరు వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.